క్లుప్తంగా

ఎస్వీయూ రిటైర్డ్ ప్రొఫెసర్ మృతి

తిరుపతి సిటీ: ఎస్వీయూ ఎకనామిక్స్ విభాగంలో సుమారు 30 ఏళ్లకు పైగా సేవలందించి పదవీ విరమణ చేసిన ప్రొఫెసర్ పోతూరు ప్రసాద్ శనివారం రాత్రి అనారోగ్యంతో శ్రీనివాస మంగాపురంలో మృతి చెందారు. వర్సిటీ అధికారులు, ఆ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

ఘనంగా వినాయకుడి ఊరేగింపు



వినాయక స్వామి వద్ద ఉన్న యువకులు

పాకాల: మండల కేంద్రంలోని పాత పోస్టాఫీసు వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జనాన్ని ఆదివారం ఘనంగా ఊరేగించారు. ఇందులో భాగంగా వినాయకుడిని పట్టణంలో ఊరేగించారు. మాధ్యాహ్నం సుమారు 500ల మందికి సుంకర శేఖర్ సహకారంతో అన్నదానం చేశారు. స్వామివారి వద్ద ఏర్పాటు చేసిన 16 కేజీల లడ్డూని రూ.27,501లకు దామోదరం, భాను వేలంలో దక్కించుకున్నారు. శరత్‌కుమార్, నజీర్, పండు, నాని, మోహన్, ప్రవీణ్, వంశీ, కిరణ్ పాల్గొన్నారు.

అదుపుతప్పి కారు బోల్తా



ప్రమాదంలో దెబ్బతిన్న కారు

చంద్రగిరి: పూతలపట్టు–నాయుడుపేట జాతీయ రహదారిలోని నడింపల్లి వద్ద ఆదివారం కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొని బోల్తాపడింది. ఈ క్రమంలో ఒకరికి స్వల్పంగా గాయపడ్డారు. తిరుపతి పద్మావతిపురానికి చెందిన అస్తోష్, చిద్విలాస్, వివేక్ కారులో చంద్రగిరి కాశిపెంట్ల సమీపంలోని హెరిటేజ్‌కు వద్దకు వెళ్లారు. తిరిగి తిరుపతికి వస్తుండగా నడింపల్లి వద్ద కారు అదుపుతప్పి పక్కనే ఉన్న డివైడర్‌ను ఢీకొని పల్టీలు కొడుతూ సర్వీసు రోడ్డుపై నిలిచింది. అస్తోష్‌కు తీవ్ర గాయాలు కాగా మిగిలిన ఇద్దరు స్వల్ప గాయాలయ్యాయి. అనంతరం వారు ప్రైవేటు వాహనంలో తిరుపతికి వెళ్లారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థులకు బహుమతులు



విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న జనరల్ మేనేజర్ అమరేంద్రరెడ్డి

తిరుపతి అర్బన్: బీఎస్ఎన్ఎల్ కార్యాలయంలో ఆదివారం పలు పాఠశాలల విద్యార్థులకు స్వచ్ఛతపై నిర్వహించిన డ్రాయింగ్ పోటీల్లో విజేతలకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో జనరల్ మేనేజర్ అమరేంద్రరెడ్డి, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఏకోబారావు తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

నాగలాపురం: తమిళనాడు రాష్ట్రంలో ఆదివారం జరిగిన జాతీయ, అంతర్జాతీయ చాంపియన్ షిప్ కరాటే పోటీల్లో నాగలాపురం విద్యార్థులు ప్రతిభ చూపారు. చెన్నైలోని కవరపేట్టైలో టీజేఎస్ హయ్యర్ సెకండరీ స్కూల్‌లో ఈ పోటీలు జరిగాయి. ఈ కరాటే చాంపియన్ పోటీల్లో నాగలాపురం విద్యార్థులు సత్తా చాటి బహుమతులు అందుకున్నారు. నాగలాపురం కరాటే కోచ్ ఎస్.ఏలుమలై విద్యార్థులను అభినందించారు.

వలంటీర్ల పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

పుత్తూరు రూరల్: పుత్తూరు మున్సిపాలిటీలో ఖాళీగా ఉన్న 15 వలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని కమిషనర్ కెఎల్ఎన్‌రెడ్డి తెలిపారు. రాచపాళెం సచివాలయ పరిధిలో ఎస్టీ ఉమెన్ 1, ఎస్సీ ఉమెన్ 1, సత్యనారాయణ కాలనీ బీసీఏ ఉమెన్ 1, బీసీబీ ఉమెన్ 1, బీసీడి ఉమెన్ 1, దాసరిగుంట బీసీబీ ఉమెన్ 2, గోవిందపాళెం ఎస్సీ ఉమెన్ 1, ఓసీ ఉమెన్ 1, లక్ష్మీనగర్ బీసీబి ఉమెన్ 1, కల్యాణపురం ఎస్సీ 1, ఎస్టీ 1, ఆరేటమ్మకాలనీ ఎస్సీ 1, పిల్లారిపట్టు బీసీఏ ఉమెన్ 1, బీసీబి 1కి దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. 10వ తరగతి ఉత్తీర్ణత, ఆపై విద్యార్హత కలిగి 18 ఏళ్ల నుంచి 35 ఏళ్ల లోపు వారు అర్హులని తెలిపారు. ఈనెల 8వ తేదీ లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. 10వ తేదీన ఇంటర్వ్యూలు నిర్వహించి, 12వ తేదీన పోస్టింగ్ ఇస్తామని వెల్లడించారు.

రూ.లక్ష విరాళం

కాణిపాకం(యాదమరి): బెంగళూరుకు చెందిన శాశ్విక్ కుటుంబసభ్యులు ఆదివారం కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి గోసంరక్షణ ట్రస్ట్‌కు రూ.లక్ష విరాళం ఇచ్చారు. వారికి ఆలయ అధికారులు స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి స్వామివారి తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ ఇన్‌స్పెక్టర్ సురేష్ పాల్గొన్నారు.

శుభ్రతతోనే ఆరోగ్యం



స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న వీసీ జీఎస్‌ఆర్ క్రిష్ణ మూర్తి



స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో పాల్గొన్న క్యాండర్ పాఠశాల విద్యార్థులు



తిరుపతి రైల్వే స్టేషన్‌లో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం నిర్వహిస్తున్న స్టేషన్ డైరెక్టర్ కుప్పాల సత్యనారాయణ తదితరులు

తిరుపతి అర్బన్: తిరుపతి రైల్వే స్టేషన్‌లో స్వచ్ఛతకు ప్రాధాన్యం ఇస్తున్నామని గుంతకల్లు డివిజన్ సీడబ్ల్యూఎం అధికారి దేవసహాయం, సీడీవో కృష్ణ చైతన్య, స్టేషన్ డైరెక్టర్ కుప్పాల సత్యనారాయణ, స్టేషన్ మేనేజర్ చిన్నప్పరెడ్డి తెలిపారు. గుంతకల్లు డివిజన్ ఏడీఆర్ సుధాకర్ నేతృత్వంలో ఆదివారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం నిర్వహించారు. తిరుపతి, పడమర రైల్వే స్టేషన్లు, గ్యారేజ్, పార్సిల్ బుకింగ్, రిజర్వేషన్ కార్యాలయ ప్రాంతాలను శుభ్రం చేశారు. వందే భారత్ రైలును 14 నిమిషాల్లో శుభ్రం చేశారు. సీసీఐ శ్రీకాంత్, ప్రొటోకాల్ ఇన్‌చార్జి ఎస్.రాజు, ఈశ్వర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా బీఎస్ఎన్ఎల్ తిరుపతి ప్రధాన కార్యాలయంలోను స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని చేపట్టారు. జనరల్ మేనేజర్ అమరనాథ్‌రెడ్డి, అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఏకోబరావు తదితరులు పాల్గొన్నారు. తిరుపతి సప్తగిరి గ్రామీణ బ్యాంకు రీజనల్ కార్యాలయం వద్ద రీజనల్ మేనేజర్ జయకుమార్, బ్యాంక్ సిబ్బంది స్వచ్ఛతా హి సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండ్‌లోనూ కార్యక్రమం చేపట్టారు.

స్వచ్ఛ భారతం... శ్రేష్ట భారతం

తిరుపతి సిటీ: స్వచ్ఛ భారతం.. శ్రేష్ట భారతం అనే నినాదంతో ముందుకు సాగుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం వీసీ జీఎస్ఆర్ క్రిష్ణమూర్తి పిలుపునిచ్చారు. వర్సిటీలో ఆదివారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి వ్యర్థాలు, చెత్తను తొలగించారు. అనంతరం వర్సిటీ ప్రాంగణంలో ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు, వలంటీర్లు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్వీ వైద్య కళాశాలలో..

తిరుపతి తుడా: ఎస్వీ వైద్య కళాశాల, రుయా ఆసుపత్రి ఆవరణలో ఆదివారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ చంద్రశేఖరన్ మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. అనంతరం ఎస్వీ వైద్య కళాశాల ఆట స్థలం చుట్టూ మొక్కలు నాటారు. ఎస్వీ వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ (అడ్మిన్) డాక్టర్ వెంకటేశ్వర్లు, బహుళ విభాగాల పరిశోధన కేంద్రం నోడల్ అధికారి కిరీటి, మెడిసిన్ విభాగ ప్రొఫెసర్, హాస్టల్ వార్డెన్ తులసీరామ్, ఎంఆర్‌యూ శాస్త్రవేత్త మధుసూదన్ పాల్గొన్నారు.

పరిశుభ్రత బాధ్యతగా గుర్తించాలి

తిరుపతి సిటీ: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం బాధ్యతగా గుర్తించాలని ఎస్వీయూ వీసీ రాజారెడ్డి తెలిపారు. ఎస్వీయూలో ఆదివారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ విద్యాలయాలు దేవాలయాలతో సమానమని, విద్యార్థులు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం తమ కర్తవ్యమని తెలిపారు. అనంతరం విద్యార్థులు ఎస్వీయూ పరిపాలనా భవనం నుంచి ప్రధాన గేటు వరకు శ్రమదానం చేశారు. ఎస్వీయూ ఎన్‌సీసీ కోఆర్డినేటర్ ఆచార్య పద్మనాభం, తాండవకృష్ణ, ఎస్వీ ఓరియంటల్, ఎస్వీ ఆర్ట్స్, పాలిటెక్నిక్, బీఎస్ఆర్ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదాయపు పన్నుశాఖ ఆధ్వర్యంలో..

తిరుపతి రూరల్: ఆదాయపు పన్నుశాఖ తిరుపతి ప్రిన్సిపల్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఆదివారం తిరుపతిలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఆదాయపు పన్ను శాఖ తిరుపతి ప్రిన్సిపల్ కమిషనర్ దుర్గేష్ సామ్రాట్, సెంట్రల్ బోర్డు ఆఫ్ డైరెక్ట్ ట్యాక్స్(సీబీడీటీ) సభ్యుడు, ఉద్యోగులు, సిబ్బంది రాజన్న పార్కు వద్ద పరిసరాలను శుభ్రం చేశారు. చుట్టూ బ్లీచింగ్ చల్లారు. జాయింట్ కమిషనర్ వంశీధర్, మురళీ పాల్గొన్నారు.

చంద్రగిరిలో..

చంద్రగిరి: స్వచ్ఛతా హి సేవతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని పలువురు పేర్కొన్నారు. ఏ.రంగంపేటలోని శ్రీవిద్యానికేతన్ ఇంటర్నేషనల్ స్కూల్ ఆధ్వర్యంలో ఆదివారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా చంద్రగిరిలో సర్పంచ్ రూప ఆధ్వర్యంలో రోడ్లను శుభ్రం చేశారు.



రుయా ఆసుపత్రిలో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమంలో పాల్గొన్న వైద్యాధికారులు



చిన్నగొట్టిగల్లు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న ఎన్‌హెచ్‌ఏ పీడీ



తిరుపతి ఆర్టీసీ బస్టాండ్‌లో స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం నిర్వహిస్తున్న సిబ్బంది, కార్మికులు



స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎస్వీయూ వీసీ రాజారెడ్డి

పచ్చదనంతో ఆరోగ్యవంతమైన జీవితం

భాకరాపేట: ఆరోగ్యవంతమైన జీవితానికి పచ్చదనం–పరిశుభ్రత అవసరం అని ఎన్‌హెచ్ఏ పీలేరు–కాలూరు ప్రాజెక్టు పీడీ వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. చిన్నగొట్టిగల్లు జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఆదివారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మొక్కలు నాటి, పాఠశాల ఆవరణను శుభ్రం చేశారు. ఎన్‌హెచ్ఏఐ, మెఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎల్ఎన్ మాల్వియా కన్సల్టెంట్ టీమ్ లీడర్ నాగేంద్రబాబు, మెఘా కంపెనీ జనరల్ మేనేజర్ దశరథరామయ్య, విజయ్‌కుమార్, జిలానీ, ఏజీఎం రత్నం, రామకృష్ణారెడ్డి, నాగరాణి పాల్గొన్నారు.

రైల్వే స్టేషన్ పరిసరాలను శుభ్రంగా ఉంచాలి

పాకాల: రైల్వేస్టేషన్ పరిసరాలను శుభ్రంగా ఉంచాలని రైల్వే సూపరింటెండెంట్ వెంకటముని తెలిపారు. రైల్వేస్టేషన్‌లో ఆదివారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులు, కార్యాలయ సిబ్బంది, రైల్వే పోలీసులు రైల్వే స్టేషన్ పరిధిలో పరిసరాలను శుభ్రం చేసి, చెత్తా చెదారం తొలగించారు. కార్యక్రమంలో రైల్వే డాక్టర్ కావ్య, హెల్త్ ఇన్‌స్పెక్టర్ సురేష్, రిజర్వేషన్ ఇన్‌చార్జి నవీన్ పాల్గొన్నారు.

క్యాండర్ స్కూల్ ఆధ్వర్యంలో..

చంద్రగిరి: మండలంలోని ఐతేపల్లి జాతీయ రహదారి వద్ద ఉన్న క్యాండర్ పాఠశాల విద్యార్థులు ఆదివారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం చేపట్టారు. వారు పాకాలవారిపల్లి సమీపంలోని హైవే టోల్ ప్లాజా వద్ద చెత్తాచెదారం తొలగించారు. శుభ్రతపై ప్రతిజ్ఞ చేశారు. స్థానికులకు శుభ్రతపై అవగాహన కల్పించారు. ప్రధానోపాధ్యాయురాలు నాగశ్వేత, కేఎస్ఆర్ తిరుమల ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్ట్ హెడ్ కృష్ణారావు, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమలలో..

తిరుమల: తిరుమల గోగర్భం డ్యాం సర్కిల్ వద్ద ఆదివారం స్వచ్ఛతాహి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో జేఈవో వీరబ్రహ్మం, ఎస్ఈ–2 జగదీశ్వర్ రెడ్డి, డీఎఫ్‌వో శ్రీనివాసులు, వీజీవో బాలిరెడ్డి, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శ్రీదేవి, ఇతర అధికారులు పాల్గొన్నారు.



చంద్రగిరి సర్పంచ్ రూప ఆధ్వర్యంలో రోడ్లను శుభ్రం చేస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



చంద్రగిరి: ఏ.రంగంపేటలో స్వచ్ఛతాహి సేవలో పాల్గొన్న శ్రీవిద్యానికేతన్ స్కూల్ విద్యార్థులు, సర్పంచ్ ఎర్రయ్య



తిరుపతి రాజన్న పార్కు వద్ద స్వచ్ఛతాహి సేవలో సీబీడీటీ సభ్యులు ప్రవీణ్‌కుమార్, ప్రిన్సిపల్ కమిషనర్ దుర్గేష్‌సామ్రాట్



పాకాల: రైల్వే స్టేషన్ పరిసరాలను శుభ్రం చేస్తున్న కార్మికులు, సిబ్బంది

మహిళలు రుణం తీసుకునేందుకు అనుమతి ఇవ్వండి



మెప్మా పీడీ విజయలక్ష్మికి వినతి పత్రం ఇస్తున్న టౌన్ బ్యాంకు చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి

తిరుపతి మంగళం: తిరుపతి కో–ఆపరేటివ్ బ్యాంకులో పొదుపు సంఘాల మహిళలు రుణాలు తీసుకునేందుకు అనుమతి ఇవ్వాలని చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి మెప్మా పీడీ విజయలక్ష్మిని కోరారు. తిరుపతిలో ఆదివారం జరిగిన మెప్మా కార్యక్రమంలో పాల్గొన్న పీడీ విజయలక్ష్మిని కేతం జయచంద్రారెడ్డి, బ్యాంకు ఎంపీ శివకుమార్, మేనేజర్ ప్రభాకర్ రెడ్డి కలిసి వినతి పత్రం అందజేశారు. టౌన్ బ్యాంకులో మహిళా సంఘాలకు రుణాలు ఇచ్చేందుకు ఇప్పటికే ఫైనాన్స్ సెక్రటరీకి వినతి పత్రం అందజేసినట్టు తెలిపారు. టౌన్ బ్యాంకులో ఇప్పటికే వివిధ రకాల రుణాలు ఇస్తున్నామని, పొదుపు సంఘాల మహిళలకు రుణాలు ఇవ్వడం వలన బ్యాంకును మరింత అభివృద్ధి చేసేందుకు అవకాశం ఉంటుందని వివరించారు.

ఆర్థిక భరోసాతో వృద్ధుల్లో మానసిక ప్రశాంతత



మాట్లాడుతున్న జడ్జి సరిత

తిరుపతి కల్చరల్: వృద్ధులకు ఆర్థిక భరోసాతో మానసిక ప్రశాంతత లభిస్తుందని తిరుపతి ఐదో అదనపు జూనియర్ సివిల్ జడ్జి సరిత తెలిపారు. రాష్ట ప్రధాన కార్యాలయంలో ఆదివారం ప్రపంచ వయోవృద్ధుల దినోత్సవం నిర్వహించారు. ఇందులో ఐదో అదనపు జూనియర్ సివిల్ జడ్జి సరిత ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ మండల న్యాయ సేవా విభాగం వృద్ధులకు పలు సేవలను ఉచితంగా అందిస్తోందన్నారు. యూనియన్ బ్యాంకు డీజీఎం రాంప్రసాద్ మాట్లాడుతూ వృద్ధుల పొదుపు సంఘాలకు రూ.2 కోట్ల రుణాలు మంజూరు చేస్తున్నామని తెలిపారు. రాస్ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం మాట్లాడుతూ రాస్ ఆధ్వర్యంలో 12 వృద్ధాశ్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. వారికి కంప్యూటర్ పరిజ్ఞానం నేర్పించి ట్యాబ్‌లు అందించామని తెలిపారు. అనంతరం వృద్ధులకు దుప్పట్లు, చేతి కర్రలు, బియ్యం తదితరాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాస్ డైరెక్టర్ నాగరాజు, బ్యాంకు మేనేజర్ మొగిలీశ్వర్, బాలాజీ రెడ్డి, షద్రక్, నాగరత్నమ్మ, సుబ్బమ్మ పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



భరతనాట్యం చేస్తున్న కళాకారులు

కాణిపాకం(యాదమరి): కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆస్థాన మండపంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను విశేషంగా అలరించాయి. స్వామివారి ఆస్థాన మండపంలో కళాకారులు భరతనాట్యం, కూచిపూడి, గాయకులు భక్తి గీతాలు, భాగవతారిణి హరికథా కాలక్షేపం నిర్వహించారు. కళాకారులకు ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి, ఈఓ వెంకటేశు ప్రశంసాపత్రాలు అందించారు.

క్యాంపస్ ఇంటర్వ్యూల్లో శ్రీరామ విద్యార్థుల ప్రతిభ



ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులతో కళాశాల ప్రతినిధులు

తిరుపతి సిటీ: కరకంబాడి రోడ్డులోని శ్రీరామ ఇంజినీరింగ్ కళాశాలలో ఆదివారం నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో తమ విద్యార్థులు మంచి ప్యాకేజీతో ఉద్యోగాలు సాధించారని చైర్మన్ మన్నెం రామిరెడ్డి తెలిపారు. త్వరనా ఎంఎన్‌సీ కంపెనీ ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించగా ఇంజినీరింగ్ ఫైనల్ ఇయర్ విద్యార్థులు నలుగురు ఎంపికయ్యారని, వారికి నాలుగేళ్లకు రూ.29 లక్షల వేతనం లభిస్తుందన్నారు. వారిని అధ్యాపకులు అభినందించారు. కళాశాల సెక్రటరీ మన్నెం రామసుబ్బారెడ్డి, అకడమిక్ డైరెక్టర్ మన్నెం అరవిందకుమార్‌రెడ్డి, ప్రిన్సిపాల్ జయచంద్ర, ప్లేస్‌మెంట్ అధికారి విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

వ్యవసాయ కళాశాలలో విద్యార్థుల శ్రమదానం



ఎస్వీ వ్యవసాయ కళాశాలలో శ్రమదానంలో పాల్గొన్న అసోసియేట్ డీన్ డాక్టర్ ప్రభాకరరెడ్డి

తిరుపతి సిటీ: ఎస్వీ వ్యవసాయ కళాశాలలో ఆదివారం ఎన్ఎస్ఎస్ విద్యార్థులు స్వచ్ఛతాహి సేవ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా కళాశాల వసతి గృహాల వద్ద శ్రమదానం చేసి చెత్తను తొలగించారు. కళాశాల అసోసియేట్ డీన్ ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ. ప్రతి విద్యార్థీ వారానికి ఒక గంట శ్రమదానం చేసి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అదేవిధంగా పద్మావతి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలోనూ స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం చేపట్టారు. విద్యార్థులు కళాశాల ప్రాంగణంలోని చెత్తను తొలగించారు. ప్రిన్సిపాల్ మహాదేవమ్మ, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



పద్మావతి డిగ్రీ కళాశాలలో వ్యర్థాలను తొలగిస్తున్న విద్యార్థులు

ఎన్ఎఫ్‌హెచ్ఆర్ రాష్ట్ర ఉప కార్యదర్శిగా బుజ్జిబాబు



తిరుపతి కల్చరల్: నేషనల్ ఫెడరేషన్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర ఉప కార్యదర్శిగా తిరుపతికి చెందిన వి.బుజ్జిబాబును నియమించినట్టు ఆ కౌన్సిల్ బోర్డ్ ఆఫ్ కార్యదర్శి డాక్టర్ బీవైఏ.శ్రీనివాసులురెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రెండేళ్లుగా బుజ్జిబాబు చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను గుర్తించి పదవికి ఎంపిక చేసినట్లు తెలిపారు. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సమగ్రంగా నిర్వర్తిస్తూ మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేస్తానని బుజ్జిబాబు తెలిపారు. తన ఎంపికకు సహకరించిన ఎన్ఎఫ్‌హెచ్ఆర్ కౌన్సిల్ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

ముక్కంటి సేవలో ప్రముఖులు



ధ్వజస్తంభం వద్ద రాష్ట్ర సమాచార కమిషనర్ జనార్దన్ రావు



ఆలయ ధ్వజస్తంభం వద్ద జడ్జి భవాని సుబ్బరాయన్

శ్రీకాళహస్తి: జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామిని పలువురు ప్రముఖులు వేర్వేరు సమయాల్లో దర్శించుకున్నారు. తమిళనాడు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ భవానీ సుబ్బరాయన్, రాష్ట్ర ఇన్ఫర్మేషన్ కమిషనర్ కట్టా జనార్దన్‌రావు దర్శించుకున్న వారిలో ఉన్నారు. వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి లింగం వద్ద ఆలయ వేద పండితులు వారిని ఆశీర్వదించి స్వామి, అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.